క్లుప్తంగా

బియ్యం పంపిణీ

చెన్నారావుపేట: మండలంలోని ఈర్యతండాకు చెందిన బానోతు మకితి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతోంది. కాగా బీఆర్ఎస్ మండల యువజన విభాగం ఇన్‌చార్జ్ కంది కృష్ణచైతన్య రెడ్డి మకితి కటుంబానికి 75 కిలోల బియ్యం మంగళవారం అందించారు. అందజేసిన వారిలో యూత్ మండల కన్వీనర్ మూడు రమేష్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, గుగులోతు రాజు, అమృ, తదితరులు ఉన్నారు.

వరికోతలు ప్రారంభం

ఖానాపురం: మండలంలోని పాకాల ఆయకట్టు పరిధిలో ముందస్తు వరికోతలు ప్రారంభమయ్యాయి. ముందస్తుగా నాట్లు వేసిన పంటలతో పాటు మిగతా పంటలు 50 శాతానికి పైగా చివరి దశలో ఉన్నాయి. రైస్ మిల్లర్లు పచ్చి ధాన్యాన్నే కొనుగోలు చేస్తుండడంతో వరి కోతలను రైతులు ప్రారంభించారు. మిల్లర్లు ధాన్యం తీసుకుంటారనే విషయం తెలియడంతో రైతులు కోతలు ప్రారంభించి మిల్లర్లకు మొదట రూ.2300 చొప్పున అప్పగించారు. రైతులు ధాన్యం ఆరబెట్టకుండానే కొనుగోళ్లను ముమ్మరం చేయడంతో ప్రస్తుతం రూ.2100 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అయినప్పటికి రైతులు కోతలు చేపడుతూ మిల్లులకు తరలిస్తున్నారు.

'భద్రకాళి'లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



నర్సంపేట: పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గాదె రమేష్ అన్నారు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యంతో కూడిన నూతన అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ దూపటి మనోహర్ మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 100 మంది విద్యార్థులు పాల్గొనగా 45 మంది వివిధ రంగాల్లో ఉద్యోగానికి అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు పొడిగించాలి



నర్సంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు మంగళవారంతో ముగుస్తోందని, చాలా మంది విద్యార్థులు దీపావళి సెలవుల వల్ల విద్యార్థులు ఫీజులు చెల్లించలేకపోయారని, తక్షణమే ఫీజు గడువును పొడిగించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. గడువు పొడిగించాలని కోరుతూ మంగళవారం ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఐఈఓకు వినతిపత్రాన్ని వాట్సప్ ద్వారా పంపించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రదీప్, రఘు, ప్రసాద్, లక్ష్మీ, రమ్య, గంగ, రచన, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీఏసీఎస్ సీఈఓ మోడెం సురేష్ అన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను పుర్కరించుకొని కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల కోసం పీఏసీఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాల నిర్వహణతోపాటు రుణాలు, ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

నల్లబెల్లి: నియోజకవర్గంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు(ప్రతాప్) అన్నారు. మండలంలోని గుండ్లపాహడ్ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో కార్యకర్తలతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మూడుచెక్కలపల్లి, ఎర్రచెరువుతండా, గోవిందాపూర్, కొండాపూర్, ఆసరవెల్లి, మేడపల్లి, రాంపూర్, గొల్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఇంటింటి ప్రచారం

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్, పత్తినాయక్‌తండా, లింగగిరి, సూరిపల్లి, గొల్లభామతండా, ఖాదర్‌పేట గ్రామాల్లో మంగళవారం బీఎస్పీ అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు బీఎస్పీ పార్టీని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు.



చెన్నారావుపేట: జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవాన్ని నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి, పర్వతగిరి, వర్ధన్నపేట, సంగెం, రాయపర్తి మండల కేంద్రాల్లో, అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నృత్యాలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి బాలలే రేపటి పౌరులని, దేశానికి సేవలందించేందుకు విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలన్నారు. పలు స్కూళ్లలో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

– సాక్షి, నెట్‌వర్క్



నర్సంపేట : నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి



వర్ధన్నపేట: ప్రదర్శన ఇస్తున్న బాల బాలికలు



ఖానాపురం : మంగళవారిపేటలో..



దుగ్గొండి: గిర్నిబావిలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ దేవేందర్



పర్వతగిరిలో..



నల్లబెల్లి: రుద్రగూడెం కేబీఎస్ హైస్కూల్‌లో..



రాయపర్తి: లహరి స్కూల్‌లో వివిధ వేషధారణలో విద్యార్థినులు



నర్సంపేట రూరల్ : గురిజాల ప్రభుత్వ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



నెక్కొండ: సెయింట్ థెరిస్సా కాన్సెప్ట్ స్కూల్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెండింగ్ పనుల పూర్తికి గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి కావాలంటే మరోసారి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌తో పాటు అన్ని గ్రామాల్లో పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఘర్షణలతో వెనుకబడి ఉన్న నర్సంపేటకు రూ.350కోట్ల నిధులను వైద్య రంగానికి తేవడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, స్వయం పాలనపైనే ఓట్లు అడుగుతున్నామన్నారు. నాపై పోటీ చేసిన అనుభవం ఉన్న నేతలు నన్ను ఓడించి ఏం సాధించారని, ఎక్కడ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థిపై పదే పదే ఫిర్యాదు చేస్తున్నారని, తనపై అసభ్య పదజాలం వాడుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మునిసిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు మనోహర్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

పెద్ది గెలుపునకు కృషి చేయాలి

నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావికి చెందిన సహార యూత్, గరుడ యూత్ క్లబ్‌లకు చెందిన 70 మంది యువకులు నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ నర్సంపేట అభివృద్ధి కోసం కలిసి వస్తున్న యువకులకు అండగా ఉంటానన్నారు. వారి భవిష్యత్ జీవితానికి తాను భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, రాజ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి, శ్రీనివాస్, రాజేందర్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



సంగెం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు. మంగళవారం నల్లబెల్లికి చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ గాదె రాజిరెడ్డి, కూస రాజలింగం, మేరుగు రాజు, కాగితాల నర్సింహచారి, కాగితాల సాయికుమార్‌తో పాటు తదితరులు పరకాల ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారన్నారు.

పాఠశాలకు సకాలంలో హాజరుకాని ఉపాధ్యాయులు

రాయపర్తి: ప్రభుత్వ పాఠశాలలో వేలకు వేలు ఇచ్చి బోధనను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం సమయపాలన పాటించకుండా విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పి.వెంకన్న మాత్రమే హాజరుకాగా 9:38 గంటలైనా మిగతా ముగ్గురు ఉపాధ్యాయులు హాజరుకాకపోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎలా విద్యాబుద్ధులు నేర్పుతున్నారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంతోపాటు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు చినపాక చరేష్, గణేష్, సురేష్, పరశురాం, యాకయ్య, దయాకర్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు విలువైన ఆయుధం



అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం జయ

చెన్నారావుపేట: ఓటు విలువైన ఆయుధమని స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకునేలా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో మంగళవారం ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటును ప్రలోభాలకు అమ్ముకోవద్దన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా పలురకాల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించామన్నారు. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీరావు మాట్లాడుతూ పదవ తరగతిలో భారత దేశంలో ఎన్నికల వ్యవస్థపై పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టడంతో ఎన్నికలపై సంపూర్ణ అవగాహన విద్యార్థులకు వచ్చిందన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, మాధవిల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్, నృత్యాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



డాక్టర్ గోవర్ధన్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

నర్సంపేట: ప్రస్తుత ప్రపంచీకరణ పోటీ ప్రపంచంలో ఇంగ్లిష్ భాష ఆవశ్యకత ఎంతో ఉందని, విద్యార్థులు పోటీతత్వంతో పాటు ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వొకాబ్యులరీ ఇన్ స్పోకెన్ ఇంగ్లీష్ అంశంపై విస్తృత ఉపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ మూల స్తంభాలు లేనిదే అద్భుత కట్టడాన్ని ఏ విధంగా కట్టలేమో వొకాబ్యులరీపై పట్టు లేనిదే విద్యార్థులు ఆంగ్లభాషలో రాణించలేరని పేర్కొన్నారు. మదిలో ఎల్లప్పుడు ఆంగ్లభాష మెదిలే విధంగా పీపీటీల ద్వారా విస్తృత ఉపన్యసించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ తోట రమేష్, ఐ.శివనాగేశ్వరరావు, పి.త్యాగయ్య, ఎం.నరేందర్, ఎల్.సత్యనారాయణ,అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నర్సంపేటరూరల్ : కాంగ్రెస్‌లో చేరిన వారితో దొంతి



కాంగ్రెస్‌లో చేరిన వారితో రేవూరి ప్రకాష్‌రెడ్డి

నర్సంపేట: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఖానాపురం మండలం దబ్బతండా నుంచి 15 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా 17న నర్సంపేటకు రాహుల్‌గాంధీ రానున్న నేపథ్యంలో హెలిపాడ్‌ను దొంతి మాధవరెడ్డి పరిశీలించారు.

చెన్నారావుపేట: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు నమిండ్ల నర్సయ్య, మైదం నవీన్, మహ్మద్ హుస్సేన్‌లు దొంతి మాధవరెడ్డి సోదరుడు రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, నాయకులు ఉన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని బోజ్యానాయక్ తండాకు చెందిన 45 మంది పలు పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సంగెం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరినట్లు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని గొల్లపల్లి 6వ వార్డు సభ్యుడు చేరాలు, యూత్ అధ్యక్షుడు నరేష్‌తో పాటుగా 25 మంది, ఎల్గూర్‌స్టేషన్ నల్లబెల్లి, షాపూర్ గ్రా మాలకు చెందిన పలువురు రేవూరి సమక్షంలో చేరినట్లు తెలిపారు.

అరూరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



వర్ధన్నపేట : తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో సారంగపాణి కుటుంబీకులు



మామునూరు: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట : వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేష్ మూడోసారి గెలిపించడానికి మంగళవారం మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 10వ డివిజన్ తుమ్మల రవీందర్, 11వ డివిజన్‌లో కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, కోదాటి దేవేందర్‌రావుతో పాటు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

తిరుమల వెంకన్నకు ప్రత్యేక పూజలు

పట్టణ కౌన్సిలర్ పాలకుర్తి సుజాత, మాజీ జెడ్పీటీసీ సారంగపాణి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు మంగళవారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అరూరి భారీ మెజారిటీతో గెలుపొందాలని స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారి కల్యాణం జరిపించారు.

44వ డివిజన్‌లో ప్రచారం..

మామునూరు: గ్రేటర్ పరిధి ఖిలా వరంగల్ మండలం 44వ డివిజన్‌లోని అల్లీపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాన్ని అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ముప్ప సతీష్, శీలం సాంబయ్య, లక్కరాజు, అమరవాది ఉదయ్‌కుమార్, సింగారం చిరంజీవి, బండి మోహన్‌బాబు, రాజేష్, ఎండీ.షకీల్, శీలం సాంబశివుడు,కట్కూరి అరుణ, బైరి యశోద, రజిత, సరోజన, లక్ష్మీ, పోతుగంటి రజిత, రూపవతి, వెంకటమ్మ, బుజ్జక్క తదితరులు పాల్గొన్నారు



వర్ధన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాణసంచా పేల్చి సంబురాలు

పర్వతగిరి: స్థానిక జెడ్పీటీసీ సింగ్‌లాల్, అతని భార్య మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మంగళవారం మండలంలోని కల్లెడలో బీఆర్ఎస్ కార్యాలయంలో బాణసంచా పేల్చి బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్ననాయక్ మాట్లాడుతూ పార్టీకి పట్టిన పీడ విరగడైందని, పార్టీలో అనేక సందర్భాలు పదవులు పొంది, పార్టీ ద్వారా లబ్ధిపొంది పార్టీని మోసం చేసిన ఘనుడు సింగ్‌లాల్ అన్నారు. సింగ్‌లాల్‌తో ఎవరూ పార్టీ వీడిన సందర్భం లేదని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్, మాజీ జెడ్పీటీసీలు మేడిశెట్టి రాములు, లూనావత్ పంతులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం

నర్సంపేట/గీసుకొండ : ప్రజా పోరాటాల కార్యకర్తగా బహుజన బిడ్డగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని ఎంసీపీఐ(యూ) నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ అన్నారు. పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీ, గాంధీనగర్, రామాలయం వీధి, మార్క్సనగర్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే నర్సంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, గీసుకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిలు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ప్రారంభమైన కార్తీక మాసోత్సవాలు

పరకాల: పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. కోమాళ్లపల్లి సంపత్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి, సదానందం దంపతులు ఆలయానికి వంటసామాగ్రి బహూకరించారు. అనంతరం భక్తులకు మహాఅన్నదానం చేశారు. కార్తీక మాసం నెలరోజులపాటు భక్తుల సహకారంతో ఉదయం అన్నదానం, సాయంత్రం అల్పాహారం ఇవ్వనున్నట్లు గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కోమాళ్లపల్లి నాగభూషణంశర్మ, ఈఓ వెంకటయ్య, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన పిట్టల వీరలక్ష్మీ(80) అనారోగ్యంతో మృతి చెందింది. ఈమెకు ముగ్గురు కుమార్తెలు, కుమారులు లేకపోవడంతో చిన్నకుమార్తె మాధవి తల్లికి తలకొరివి పెట్టి తల్లి రుణం తీర్చుకుంది. దీంతో పలువురు కన్నీరుమున్నీరయ్యారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ హెచ్ఎన్.గోపాలకృష్ణ



వరంగల్ : ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ హెచ్ఎన్.గోపాలకృష్ణ అన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని 104, 105 నియోజకవర్గాల స్ట్రాంగ్ రూంలను ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి మంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలతోపాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి, ప్రశాంత్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరకాల నియోజకవర్గంలోని దామెర, ల్యాదెళ్ల, పసరగొండ, ఊరుగొండలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల పరిశీలకుడు మాట్లాడారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, హనుమకొండ ఆర్డీఓ ఎల్.రమేష్, తహసీల్దార్లు పాల్గొన్నారు.